నమస్తే తెలంగాణ

# ప్రకృతితోనే మానవ మనుగడ సాధ్యం

హిమాయత్ నగర్ , మార్చి 19: ప్రకృతితోనే మానవ మనుగడ సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి, రాష్ట్ర కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ జాయి ంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డీఎస్ఆర్ రాజేంద్ర సింగ్ అన్నారు. బుధవా రం నారాయణగూడలోని బీజేఆర్ ప్రభు త్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో గ్రీన్ ట్రెం డ్స్ –మార్గదర్శక పర్యావరణ స్థిరత్వం అనే అంశం పై అంతర్జాతీయ సదస్సు జరిగింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వారు హాజరై మాట్లాడుతూ కొన్ని దేశాల్లో జరిగే పర్యావరణ విధ్వం సం వల్ల అన్ని దేశాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్ప డిందన్నా రు. ఈ



నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న కిష్టారెడ్డి

సమావేశంలో ప్రతినిధులు ప్రొఫెసర్ కె.శైలజ, డాక్టర్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణరెడ్డి, డాక్టర్ రామలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ గడ్డం ఆదాము, డాక్టర్ కె.శ్రీనివాస్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ రాజశేఖర్, రాజేశ్వర్, డాక్టర్ భిక్షపతి, గోవింద్, రవికుమార్, శ్రీనివాస్, సీవీఎల్ నారాయణ, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

20/03/2025 | Hyderabad | Page : 9
Source : https://epaper.ntnews.com/

# వనరులను బాధ్యతగా వినియోగించాలి

**నారాయణగూడ:** ప్రకృతి మనకు అందించిన వనరులను బాధ్యతగా వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. వి. బాలకిష్టారెడ్డి అన్నారు. బుధవారం నారాయణగూడ బాబు జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'గ్రీన్ ట్రెండ్స్- పయనీరింగ్ ఎన్విరాన్‌మెంట్ సస్టెయినబిలిటీ' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. ఎం. విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి ప్రొ. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, స్థిరత్వానికి సంబంధించిన ప్రాముఖ్యతను ప్రస్తావించారు. సదస్సులో ఇండోనేషియా, సుడాన్, యూకే, యూఎస్ఏ వంటి దేశాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి నిపుణులు, పరిశోధకులు హాజరై పత్ర సమర్పణ చేశారు. సదస్సు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. పర్యావరణవేత్త పురుషోత్తంరెడ్డి, ప్రొ. డీఎస్ఆర్ రాజేంద్రసింగ్, ప్రొ. కె. శైలజ, డా. రాపోలు శ్రీనివాస్, డా. సత్యనారాయణరెడ్డి, డా. రామలక్ష్మి, డా. కె. శ్రీనివాస్, డా. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని పరిరక్షిస్తేనే మానవ మనుగడ



**సావనీర్ ఆవిష్కరిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి**

**హిమాయత్‌నగర్:** ప్రకృతిని పరిరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో 'గ్రీన్ ట్రెండ్స్-మార్గదర్శక పర్యావరణ స్థిరత్వం అనే అంశం'పై అంతర్జాతీయ సదస్సును కాలేజీ ప్రిన్సిపాల్ డా.విజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డీఎస్ఆర్ రాజేంద్ర సింగ్‌తో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. ప్రకృతి, పర్యావరణం పెంపుదలకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం కాలేజీ ముద్రించిన సావనీర్‌ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు ప్రొ.కె.శైలజ, డా.సునీత, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణరెడ్డి, డా.రామలక్ష్మి, అధ్యాపకులు డా.గడ్డం ఆదాము, డా.కె.శ్రీనివాస్, డా.గంగాధర్, డా.రాజశేఖర్, రాజేశ్వర్, డా.భిక్షపతి, గోవింద్, రవికుమార్, కడారి శ్రీనివాస్, సీవిఎల్ నారాయణ, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రకృతిని పరిరక్షిస్తేనే మానవ మనుగడ



**సావనీర్ ఆవిష్కరిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి**

**హిమాయత్‌నగర్:** ప్రకృతిని పరిరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో 'గ్రీన్ ట్రేండ్స్–మార్గదర్శక పర్యావరణ స్థిరత్వం అనే అంశం'పై అంతర్జాతీయ సదస్సును కాలేజీ ప్రిన్సిపాల్ డా.విజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డీఎస్ఆర్ రాజేంద్ర సింగ్‌తో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. ప్రకృతి, పర్యావరణం పెంపుదలకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం కాలేజీ ముద్రించిన సావనీర్‌ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు ప్రొ.కె.శైలజ, డా.సునీత, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణరెడ్డి, డా.రామలక్ష్మి, అధ్యాపకులు డా.గడ్డం ఆదాము, డా.కె.శ్రీనివాస్, డా.గంగాధర్, డా.రాజశేఖర్, రాజేశ్వర్, డా.భిక్షపతి, గోవింద్, రవికుమార్, కడారి శ్రీనివాస్, సీవిఎల్ నారాయణ, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.